## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి

# కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం





**ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్**
**తెలంగాణలో ప్రజా పాలన కాదు దౌర్భాగ్యపు పాలన సాగుతుంది**
**ఇచ్చిన హామీలను మరిచి సంబరాలు చేసుకోవడమా**
**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**
**కాంగ్రెస్ పార్టీవి వారంటీలు లేని ఆరు గ్యారంటీలు**
**కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్**

**వర్ధన్నపేట,04డిసెంబర్ తరంగాలు.**

,:స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు.బుధవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేయడం పై ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేయడం జరిగిందన్నారు.అధికారంలోకి వచ్చే ముందు ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు.ఆటో కార్మికులకు 12 వేలు, మహిళలకు 2500,ఆసరా పెన్షన్ 4000, వికలాంగులకు 6000 అని ఇలా ఎన్నో అలవికాని హామీలను ఇచ్చి నేడు విస్మరించారని చెప్పారు.ఏం చేశారని ఉత్సవాలు చేస్తున్నారో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజాప్రతినిధి అనేది మరిచి ఇంకా పోలీస్ అధికారిగానే వ్యవహరిస్తున్నారని అన్నారు.కార్యకర్తలను సైతం గుర్తు పట్టలేని ఎమ్మెల్యే,పోలీస్ అధికారిగానే పని చేస్తూ కార్యకర్తలతో బిజినెస్ చేస్తున్నాడని ఆరోపించారు.పాలనను సైతం అధికారులను అడ్డుపెట్టుకొనే సాగిస్తున్నాడని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధి పనులకే కొబ్బరి కాయలు కొడుతు శంకస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేట్ వ్యాపార సంస్థల నుండి మామూళ్లు వసూలు చేస్తున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్యే నాగరాజు నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలి అనే ఆలోచన మరిచి స్వార్థ రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శలు గుప్పించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరడుతూ ఎమ్మెల్యే ను గ్రామాల్లోకి రానీయకుండా తరిమికొడుతామని హెచ్చరించారు.బీజేపీ నాయకత్వంతోనే మామునూరు ఎయిర్ పోర్ట్ సాధ్యం అయిందని, కాంగ్రెస్ పార్టీ నేతలు తామే ఎయిర్ పోర్ట్ సాధించామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

**మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ**



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని సంబరాలు చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు.గడిచిన సంవత్సర కాలంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశాలను అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అబద్దపు ప్రచారాలు చేసి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమం ఏదని ప్రశ్నించారు. యువతకు నిరుద్యోగ భృతి,రైతులకు రైతు బంధు, రెండు లక్షల రుణమాఫీ,వృద్దులకు,వికలాంగులకు ఆసరా పెన్షన్ వంటి ఏ హామీని అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదని దౌర్జన్యపు పాలన అని అన్నారు.ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయని బ్లాక్ మెయిల్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని,విద్యా వ్యవస్థ విచ్చిన్నం అయిందని,మార్పు పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.ప్రజా సంక్షేమం కోసం ఏ హామీలను అమలు చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు ప్రజల పక్షాన నిబడుతామని ప్రజా పోరాటాలు చేస్తాంమని తెలిపారు.పదేళ్ల ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించానని,ఎయిర్ పోర్ట్ కోసం కుడా గతంలోనే రైతులను తమ భూములు ఇచ్చేందుకు ఒప్పించామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దమ్ముంటే ముప్పై రోజుల్లో రైతులను ఒప్పించి భూములను స్వాధీనం చేసుకొని కేంద్ర ప్రభుత్వానికి ఇస్తే మూడు నెలల్లోనే ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో విమానాలు ఎగిరేలా మేము చేసి చూపిస్తామన్నారు.కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని పీవీ నరసింహ రావు ఓడిపోయిన తరుణంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయలేదని,కానీ నేడు ఇచ్చిన మాట ప్రకారం ప్రధాని మోడీ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు,ఎన్నికల ముందే 200 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి శంకుస్థాపన చేశామని, వాటినే తిరిగి ప్రారంభించి మేము నిధులు తెచ్చామని జబ్బలు చరుచుకోవడం సిగ్గుచేటన్నారు.విలీన గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో నిధులు మంజూరు చేపించడం జరిగిందని,ప్రణాళికతో డబుల్ లైన్ రోడ్డు పనులు చేపించామన్నారు.సంక్షేమ పరంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో ఏ ఒక్క హామీ అమలు కాలేదని,దౌర్భాగ్యమైన పాలనతో యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రజా సమస్యల పట్ల ప్రశ్నిస్తామని తెలిపారు.గురువారం ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయం నుండి మడికొండ వరకు యాత్ర ముగింపు సందర్భంగా భారీ బైక్ ర్యాలీ చేపడుతున్నామని,2000 మందితో చేపడుతున్నామని,అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.




**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచెప్పేందుకు బీజేపీ ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు.వారంటీ లేని ఆరు గ్యారంటీలు ఇచ్చిందన్నారు.సంవత్సరం లోనే లక్ష కోట్ల రూపాయలు అప్పు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో యాత్ర కో ప్రముఖ్ బన్న ప్రభాకర్,పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు, నాయకులు తిరుపతి రెడ్డి,కుందూరు మహేందర్ రెడ్డి,జడ సతీష్,పట్టాపురం ఏకాంతం గౌడ్, రాయపురపు కుమారస్వామి,యాత్ర జిల్లా సహ ప్రముఖ్ జలగం రంజిత్ రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,కొండేటి సత్యం,మహేష్,నాంపల్లి యాకయ్య, ఐత రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి కృపకు

# భక్తులంతా పాత్రులు కావాలి

**ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తా**
**హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మాలదరణ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**వర్ధన్నపేట,04డిసెంబర్ తరంగాలు.**

అయ్యప్ప స్వామి కృపకు భక్తులంతా పాత్రులు కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. పట్టణంలోని హరిహర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలదారణ భక్తులు నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, అభిషేకాలు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోకి వస్తున్న ఎమ్మెల్యేకు వేద పండితులు మంత్రోత్సరనాలు,పూర్ణకుంభాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహొూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రజలపై అయ్యప్ప స్వామి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు.నియోజకవర్గంలో ప్రజలంతా సర్వ దోషాలు పోయి సుఖంగా ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం,నియోజకవర్గ ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటూ ఆకాంక్షించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా కృషి చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, ఆలయ



అర్చకులు,అయ్యప్ప స్వామి భక్తులు,, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది



**వరంగల్,04డిసెంబర్,తరంగాలు.** గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షెడ్యూల్ ప్రకారం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 32 వ డివిజన్ ఎస్ఆర్ తోటలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ బత్తిని రమాదేవి గర్భిణీ ఆహ్వానం సి.బి ఈవెంట్ నిర్వహించి గర్భిణీ స్త్రీలు గర్భిణీగా ఉన్నప్పటినుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరంల వరకు పోషణ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గర్భిణీ 180 ఐరన్ టాబ్లెట్లు,రక్తహీనత నివారణకు, గర్భిణీకి,పుట్టబోయే బిడ్డకు ధనుర్వాత నివారణకు రెండు టీ సూదులు తీసుకోవటము,కనీసం నాలుగు సార్లు పరీక్షలు చేయించుకోవటం తోపాటు ఐరన్ కలిగిన నువ్వులు,బెల్లము,ఆకుకూరలు,పండ్లు పాలు,కూరగాయలు మొదలగు ఆహార పదార్థాలు తీసుకొని ప్రతి గర్భిణీ మూడు కిలోల బరువు గల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత,ఆయా శిరీష,అంగన్వాడి కేంద్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.